## అన్నను చంపాడన్న అనుమానంతో హత్య



**కొమరోలు, ఆగష్టు 18, ప్రభాతవార్త**

కొమరోలు మండలం మలికేపల్లి గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. మలికేపల్లి గ్రామానికి చెందిన ఏరువా వెంకటేశ్వరరెడ్డి అనే వ్యక్తిని పాత కక్షలు నేపథ్యంలో అదే గ్రామానికి చెందిన బొల్లిబోయిన రోశయ్య అనే వ్యక్తి కత్తితో దారుణంగా హత్య చేశాడు. వెంకటేశ్వరరెడ్డి ఇంటి ఆవరణలో నిద్రిస్తుండగా నిందితుడు ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. నిందితుడి అన్నను వెంకటేశ్వరరెడ్డి గతంలో హత్య చేశాడన్న అనుమానంతో వెంకటేశ్వరరెడ్డిపై పగతో రగిలిపోతున్న రోశయ్య బుధవారం అర్ధరాత్రి సమయంలో వెంకటేశ్వరరెడ్డి ఇంటి బయట నిద్రిస్తుండగా కత్తితో దాడి చేసి హత్య చేశాడని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని సీఐ ఫిరోజ్ తెలిపారు. నిందితుడిని త్వరలోనే పట్టుకుంటామని అన్నారు. హత్యకు గురైన వెంకటేశ్వరరెడ్డి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఎంపి మాగుంట పర్యటన

**ఒంగోలు టౌన్, ఆగష్టు 18,ప్రభాతవార్త**

పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు స్థానిక రామ్‌నగర్‌లోని తన కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. రాత్రి 7 గంటలకు మస్తాన్‌దర్గా సమీపంలోని కృష్ణ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. శనివారం స్థానికంగా జరిగే అధికార, అనధికార కార్యక్రమాలలో పాల్గొంటారు.

## కృష్ణాష్టమి శుభాకాంక్షలు





**ఒంగోలు టౌన్, ఆగష్టు 18,ప్రభాతవార్త**

కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి,మాజీమంత్రి శిద్దా రాఘవరావులు జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతిఇంటా పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షవ్యక్తం చేశారు.

## ఎస్‌సి,ఎస్‌టిలకు ఉచిత విద్యుత్ కొనసాగించాలి

### - విద్యుత్ శాఖ అధికారులకు కెవిపిఎస్ వినతి

**ఒంగోలు టౌన్, ఆగష్టు 18,ప్రభాతవార్త**



ఎస్‌సి,ఎస్‌టిలకు ఉచిత విద్యుత్ 200 యూనిట్‌ల నుండి 300 యూనిట్‌లకు పెంచి కొనసాగించాలని కోరుతూ కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి రఘురామ్ గురువారం విద్యుత్ శాఖ డిఇకి వినతిపత్రం అందజేశారు.ప్రభుత్వం జారీ చేసిన మెమోను రద్దు చేసి అద్దెఇళ్లలో నివసిస్తున్న ఎస్‌సి,ఎస్‌టిలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని కోరారు.నెల రోజులు దాటిన తరువాత మీటర్ రీడింగ్ నమోదు చేస్తుండడంతో కరెంట్ బిల్లు అధికంగా వస్తోందని, అందువల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అనర్హులవుతున్నారని, ఎస్‌సి,ఎస్‌టి కుటుంబాల ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకొని సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## విదేశీ విద్య పథకానికి అంబేద్కర్ పేరు తొలగిస్తారా

### - దామచర్ల జనార్ధన్ ఆగ్రహం

**ఒంగోలు టౌన్, ఆగష్టు 18,ప్రభాతవార్త**




అంబేద్కర్ విదేశీ విద్య పథకానికి జగన్ పేరు పెట్టడాన్ని నిరసిస్తూ అంబేద్కర్ పేరు కొనసాగించాలని మంగళగిరి కేంద్రంగా టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర నాయకుల ఆమరణ నిరాహార దీక్షకు సంఘీభావంగా స్థానిక కలెక్టరేట్ ఎదుట ఒంగోలు పార్లమెంట్ ఎస్‌సి సెల్ ఆధ్వర్యంలో దీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ టిడిపి హయాంలో 4923 మంది విద్యార్థులకు విదేశీ విద్య అందిస్తే జగన్‌రెడ్డి అధికారంలోకి రాగానే మూడేళ్ళ పాటు పథకాన్ని అమలు చేయకుండా విద్యార్థులను నిరాశ పరిచారని, ఇప్పుడు కొత్తగా జగనన్న పేరుతో అమలు చేయాలనుకోవడం సిగ్గుచేటని,ప్రపంచ మేధావిగా పేరొందిన అంబేద్కర్ పేరు మీద ఉన్న పథకం పేరు మార్చాలన్న ఆలోచన ఎలా వచ్చిందో అర్థం కావడంలేదన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి మేలుకొని అంబేద్కర్ పేరిటనే పథకాన్ని కొనసాగించకపోతే జనాగ్రహం చవిచూడక తప్పదన్నారు.సంఘీభావ దీక్షలో పార్లమెంట్ ఎస్‌సిసెల్ అధ్యక్షులు చుండి శ్యామ్,నగర పార్టీ అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావు,రాష్ట్ర నాయకులు కె కుసుమకుమారి, మేరి రత్నకుమారి,నాళం నరసమ్మ,తెలుగు యువత పార్లమెంట్ అధ్యక్షులు ముత్తన శ్రీనివాసులు,కార్పొరేటర్ సంద్రపాటి ఓర్స్ వర్త్, పార్టీ నేతలు డాక్టర్ జి రాజ్‌విమల్,వై శశికాంత్‌భూషణ్,నావూరి కుమార్,గొల్లపూడి బాబూరావు, ఎల్‌టి భవాని తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

### - పోస్టర్‌ను ఆవిష్కరించిన బూచేపల్లి, టీజేఆర్

**చీమకుర్తి, ఆగష్టు 18, ప్రభాతవార్త**

చీమకుర్తిలో ఈనెల 24న జరుగుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని జడ్పీచైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ కోరారు. చీమకుర్తి బీవీఎస్ఆర్ ఇంజినీరింగ్ కాలేజీలో గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. బూచేపల్లి కళ్యాణ మండపం వద్ద ఏర్పాటు చేస్తున్న దివంగత సీఎం డాక్టర్ వైఎస్సార్, దివంగత మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి సుబ్బారెడ్డిల కాంస్య విగ్రహాలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరిస్తారని వారు తెలిపారు. హెలిప్యాడ్ బూచేపల్లి కాలేజీలో, బహిరంగ సభ కళాశాల ఎదురు ఖాళీ స్థలంలో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాలను పెద్దఎత్తున విజయవంతం చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూచేపల్లి అభిమానులను వారు కోరారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రప్రజల ఆశాజ్యోతి, దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజ శేఖర్‌రెడ్డి, పేదలపెన్నిది ప్రకాశం జిల్లా అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన బూచేపల్లి సుబ్బారెడ్డి కాంస్య విగ్రహాలను ఆవిష్కరింపచేసుకోవడం చీమకుర్తి ప్రజల అదృష్టమని వారు అన్నారు. ఈ కార్యక్రమాలను వారి తనయులు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డిల ఆధ్వర్యంలో జరగడం మహా ఆనందం అని ఎమ్మెల్యే సుధాకర్‌బాబు అన్నారు. ప్రతికార్యకర్త తమ సొంత కార్యక్రమంలా భావించి ముఖ్యమంత్రి పర్యటనను అపూర్వ ఆదరణతో విజయవంతం చేయాలని కోరారు. దర్శి మాజీ ఎమ్మెల్యే, కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ చీమకుర్తి ప్రజల చిరకాల కోరిక అయిన మహానేత డాక్టర్ వైఎస్సార్, బూచేపల్లి సుబ్బారెడ్డి కాంస్య విగ్రహాలను కళ్యాణ మండపం పక్కనే ఉన్న తమ సొంత స్థలంలోనే ప్రతిష్ఠించబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా కార్యక్రమ వివరాలతో కూడిన వాల్‌పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యులు వేమా శ్రీనివాసరావు, నగర పంచాయతీ చైర్మన్ చల్లా అంకుల్, సీనియర్ నాయకులు ఇనగంటి పిచ్చిరెడ్డి, మారెళ్ళబాబు, ఎన్‌జీపాడు పార్టీ అధ్యక్షులు శివన్నారాయణ, సంతనూతలపాడు పార్టీ అధ్యక్షులు దుంపా చెంచిరెడ్డి, చీమకుర్తి మండల పార్టీ అధ్యక్షులు పమిడి వెంకటేశ్వర్లు, పట్టణ పార్టీ అధ్యక్షులు కిష్టిపాటి శేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ జేష్ట్యా శ్రీనివాసరావు, వైస్ చైర్మన్‌లు బాపతు వెంకటరెడ్డి, నలమోలు మాణిక్యం, నాయకులు చిన్నపరెడ్డి మస్తాన్‌రెడ్డి, పలువురు కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, బూచేపల్లి అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక వార్త

## పేస్‌లో కృష్ణాష్టమి వేడుకలు

**ఒంగోలు టౌన్, ఆగష్టు 18,ప్రభాతవార్త**

స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉట్టి కొట్టే కార్యక్రమంలో విద్యార్థుల విన్యాసాలు అందరినీ అలరించాయి.ఉట్టి కొట్టడంలో సఫలీకృతులైన వారికి ప్రిన్సిపాల్ డాక్టర్ వినోద్‌కుమార్ బహుమతులు అందజేశారు. వేడుకలలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జివికె మూర్తి,డీన్ డాక్టర్ వీరాంజనేయులు, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ కోటిరెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



### రైతులకు మంచి సౌలభ్యంగా ఉండేవిధంగా

# అతిపెద్ద మిర్చియార్డుగా అభివృద్ధి చేస్తా







### - రాష్ట్రపురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

**యర్రగొండపాలెం, ఆగష్టు 18, ప్రభాతవార్త**

మార్కెట్ యార్డును అభివృద్ధి దిశలో పయనించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, పల్నాడు జిల్లాలోని దుర్గి,మాచర్ల మార్డుల స్థాయికి తీసుకొని వెళ్లేందుకు కృషి చేస్తానని, అతి పెద్ద మిర్చియార్డుగా అభివృద్ధి పరచి ఈ ప్రాంతం రైతులకు మంచి సౌలభ్యం కల్పించే విధంగా చర్యలు తీసుకుంటానని రాష్ట్రపురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. గురువారం య ర్రగొండపాలెం పట్టణంలో 1.30కోట్లతో నిర్మించిన పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్‌ను మంత్రి సురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ య ర్రగొండపాలెం నియోజకవర్గన్ని అభివృద్ధి పథంలో ముందుకు వెలుతుందన్నారు. పట్టణంలో బస్ షెల్టర్, పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్, ఏర్పాటు చేసుకున్నామని అయన అన్నారు. చాల కాలంగా అభివృద్ధికి నోచుకోని మార్కెట్‌య్యాడ్‌ను వైఎస్ఆర్ సీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మార్కెట్‌య్యార్డును అభివృద్ధి పరిచేందుకు చర్యలు తీసుకుందన్నారు. పుల్లలచెరువు రోడ్డులో రైతు బజార్‌ను, టిటీడీ కల్యాణ మండపం నిర్మాణపనులు జరుగుతుందన్నారు. య ర్రగొండపాలెం డివిజనల్ కేంద్రస్థాయికి తీసుకొని వెళ్తున్నామని మునిసిపాలిటీగా తీర్చిదిద్ది పట్టనాన్ని మరింత అభివృద్ధి చెందే విదంగా చర్యలు తీసుకుంటమని ఆయన అన్నారు.య ర్రగొండపాలెం నియోజకవర్గ కే ంద్రంలో సెంట్రల్ లైటింగ్ లాంటివి అభివృద్ధి పరచి మెడల్ టౌన్‌గా తీర్చిదిద్దుతానని ఆయన హమిఇచ్చారు. పుల్లలచెరువు మండల ప్రజలు,రైతులు గత దశాబ్దాల కాలంగా ఎదురు చూస్తున్న వెలిగొండ తీగలేరు కాలువకు ప్రభుత్వం రూ 83.78కోట్లు నిధులు కెటాయించిందని దీనివలన 11.500ఎకరాలలకు సాగు నీటితో పాటు మండల ప్రజల దాహం తీరుతుందని తీగలేరు-5కు నిధులు కెటాయించిన ముఖ్యమ ంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాదభివందనాలు తెలుపుకుంటున్నానని ఆయన అన్నారు.గత ప్రభుత్వ కాలంలో టీ-5కుకేవలం రూ.4.50 కోట్లు కెటాయించారని, ఈ నిధులతో ఏమేరకు పనులు జరుగుతాయని ఆయన ప్రశ్నించారు.వెలిగొండ కాలువతో తీగలేరు అనుసందానంచేయడం వలన నియోజకవర్గంలోని అన్ని మండలాలకు లబ్ది చేకూరుతుందని ఆయన అన్నారు. అనంతరం ప్రభుత్వ 4వ తరగతి ఉద్యోగుల సంఘం భవనాన్ని మంత్రి సురేష్ ప్రారంభించారు.మంత్రి క్యాంప్ కార్యాలంవద్ద పుల్లలచెరువు మండల పార్టి నాయకులు ముఖ్యమంత్రి జగన్‌మెహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రంలో మంత్రి సురేష్‌తో పాటు నాయకులు పాలాభిషేకం చేసి సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో య ర్రగొండపాలెం మార్కెట్ య్యాడ్ చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, యంపిపి దొంత కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, ముదమంచు బాలగురవయ్య, జిల్లా కోఆప్షన్ మెంబర్ సాభిర్‌బాష, కొప్పర్తి ఓబుల్‌రెడ్డి,రెంటపల్లె సుబ్బారెడ్డి, మార్తల సుబ్బారెడ్డి పంచాయతీ కార్యదర్శి ఈ రాజశేఖరరెడ్డి ఐవి సుబ్బారావు,తదితరులు పాల్గొన్నారు.

# విధేయుడికి పట్టం..

### - వైపాలెం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఉడుముల శ్రీనివాసరెడ్డి

### - మంత్రి సురేష్‌ను దుశ్శాలువాతో సత్కరించిన మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు**

పార్టీ ఆవిర్భావం నుంచి వెన్నుదన్నుగా నిలిచిన ఆనేతకు అపూర్వ గౌరవం దక్కింది. పార్టీకి, మంత్రికి విధేయుడిగా పనిచేస్తున్న పుల్లలచెరువు వైకాపా మండల పార్టీ కన్వీనర్ ఉడుముల శ్రీనివాసరెడ్డిని మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వైకాపా ఆవిర్భావం నుంచి పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తూ కార్యకర్తలను ఏకతాటిపైకి తీసుకువచ్చి సార్వత్రిక ఎన్నికల్లో మంచి మెజార్టీ తీసుకువచ్చేందుకు కృషి చేశారు. అటు ఎంపీటీసీ, ఇటు సర్పంచ్ ఎన్నికల్లో కూడా తనదైన శైలిలో చురుకైన పాత్ర పోషించి అన్ని స్థానాల్లో వైకాపా అభ్యర్థులను గెలిపించి మంత్రి సురేష్‌కు అపూర్వ కానుక సమర్పించారు. పార్టీకి తొలి నుంచి, మంత్రికి వెన్నుదన్నుగా నిలిచిన ఉడుముల శ్రీనివాసరెడ్డిని మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమించడం పట్ల మండల ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు మంచి సేవలు అందిస్తూ పార్టీ పటిష్టతకు నిరంతరం కృషి చేస్తున్న ఉడుముల శ్రీనివాసరెడ్డికి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి లభించడం పట్ల పార్టీ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. యర్రగొండపాలెం మార్కెట్ కమిటీ గౌరవ చైర్మన్‌గా రాష్ట్ర పురపాలకపట్టణాభివృద్ధి శాఖ మాత్యులు ఆదిమూలపు సురేష్, మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఉడుముల శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ దూదేకుల కాశయ్యతో పాటు సభ్యులుగా పలువురిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. మార్కెట్ కమిటీ సభ్యులుగా మూడావత్ సువాలిబాయ్, జెడ్డా సుధామణి, గుంటి సుబ్బమ్మ, దార్ల పెద్దదేవయ్య, ఒంటేరు రాజయ్య, కొత్తకోట పాలంకమ్మ, పెక్కిలి సుబ్బలు, పటాన్ మెహరున్నా, కే.రవణమ్మ, గుర్రం వెంకటేశ్వర్లు, కామిశెట్టి వెంకట నరసయ్య, కందుల సత్యనారాయణ, గొల్ల కృష్ణారావుతో పాటు యర్రగొండపాలెం పీఏసీఎస్ ప్రెసిడెంట్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ఆఫీసర్, అసిస్టెంట డైరక్టర్ అగ్రికల్చర్, యర్రగొండపాలెం గ్రామ సర్పంచ్‌లు సభ్యులుగా వ్యవహరించనున్నారు.



**మంత్రికి ఘన సన్మానం:**

యర్రగొండపాలెం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా తన నియామకానికి కృషిచేసిన రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్‌ను ఉడుముల శ్రీనివాసరెడ్డి దుశ్శాలువాతో సత్కరించారు. నియామక పత్రాన్ని స్వీకరించిన ఉడుములకు మంత్రిచేతుల మీదుగా పెద్దారవీడు మండలం తోకపల్లిలో నియామక పత్రాన్ని స్వీకరించారు. అనంతరం ఉడుముల శ్రీనివాసరెడ్డి పూలమాలలు వేసి మంత్రిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్దారవీడు మండల పార్టీ కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







# ప్రసన్నాంజనేయ ఆలయం వద్ద బాలినేని దంపతులకు ఘనస్వాగతం

- చైతన్య, శ్రీనివాస్, దేవస్థాన అధికారుల ఆధ్వర్యంలో సాదర స్వాగతం
- భక్తుల విశ్రాంతశాలను ప్రారంభించిన బాలినేని దంపతులు
- ఆలయంలో పూజలు, అన్నదాన కార్యక్రమంలో బాలినేని దంపతులు



**అద్దంకి, ఆగష్టు, 18 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సింగరకొండలోని శ్రీప్రసన్నాంజనేయ స్వామి సన్నిధిలో బాలినేని వెంకటేశ్వరరెడ్డి, రమాదేవిల జ్ఞాపార్థం మాజీ మంత్రి, ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి తన తల్లిదండ్రుల గుర్తింపుగా నిర్మించిన భక్తుల విశ్రాంతిశాలను వారి సతీమణి శచీదేవిలతో కలసి గురువారం ప్రారంభించారు. ముందుగా ఆలయం వద్ద భక్తుల విశ్రాంతశాలను ప్రారంభించడానికి వచ్చిన బాలినేని శ్రీనివాసరెడ్డి వారి సతీమణి శచీదేవిలకు సాదర స్వాగతం లభించింది. అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి, శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య ఆధ్వర్యంలో వారికి ఘనస్వాగతం పలికారు. అదే విధంగా దేవస్థాన పాలకమండలి కోటా శ్రీనివాసకుమార్, ట్రస్టీలు, దేవాలయ ఇ.ఒ. శ్యామల రఘునాధరెడ్డిల కూడ, బాలినేని దంపతులకు స్వాగతం పలికారు. వీరితో పాటు ఆలయ గాలిగోపుర దాతఅయిన మాజీ పిడిసిసి బ్యాంకు చైర్మన్ మేదరమెట్ల శంకరారెడ్డి వీరి వెంట రాగ, ఆలయ మార్యదలతో స్వాగతం పలికి, ఆలయంలోకి తొడ్కుకొని వెళ్లారు. ధ్వజస్థంభం వద్ద పూజలు అనంతరం, ఆలయ ప్రధక్షణతో స్వామివారి గర్భాలయంలోనికి వీరిని తొడ్కొకొని వెళ్లి స్వామివారి దర్శనం ఆనంతరం వేదపండి తుల ప్రత్యేక ఆశీర్వచనాల ఆనంతరం ఆలయ మర్యాదలతో కూడిన, వస్త్రాలు,శేష వస్త్రాలను బాలినేని దంపతులకు చైర్మన్ శ్రీనివాసకుమార్ అందజేశారు. ఆలయపండితులు వీరికి తీర్ధప్రసాదాలతో ఆశీర్వచనాలు అందజేశారు. ఆనంతరం, బాలినేని శ్రీనివాసరెడ్డి దంపతులు వారి తల్లిదండ్రుల జ్ఞాపార్థం స్వంతనిధులతో నిర్మించిన భక్తుల విశ్రాంతశాలను బాలినేని సతీమణి శచీదేవి ప్రారంభించారు. ఆనంతరం ఈ కార్యక్రమానికి హజరైన భక్తులకు ప్రజలకు దేవస్థాన అధికారులు, ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని బాలినేని శ్రీనివాసరెడ్డి సతీమణి శచీదేవి, బాచిన కృష్ణచైతన్య, చైర్మన్ కోటా శ్రీనివాసకుమార్, ఇ.ఒ. రఘునాధరెడ్డిలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం లోని ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆలయ అధికారులు, ప్రత్యేకించి బాలినేని అభిమానులు, వైసిపి నేతలు, కార్యకర్తలు, పాల్గొన్నారు.ఆలయం వద్ద అద్దంకి పట్టణ ఎస్‌హెచ్‌ఒ రాజమోహనరావు, ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేశారు.









## సచివాలయ ఉద్యోగులు పర్మినెంట్ ద్వారా లక్షల కుటుంబాల్లో వెలుగు నింపిన సీఎం జగన్

**సంతనూతలపాడు, ఆగస్టు 18, ప్రభాతవార్త**



రాష్ట్రంలో సచివాలయ ఉద్యోగులను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రెగ్యులరైజ్ చేయడం ద్వారా వారి కుటుంబాల్లో ఒక వెలుగు నింపారని మండల వైసీపీ కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి వెల్లడించారు. సంతనూతలపాడు ఒకటో సచివాలయంలో గురువారం సంతనూతలపాడు-1,2 సచివాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో తమను రెగ్యులర్ చేసినందుకు థాంక్యూ సీఎం సార్ అనే ఫ్రోగ్రాంకు ముఖ్య అతిధిగా హాజరై అనంతరం ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఈవోఆర్డీ జి.రామకృష్ణ అధ్యక్షత వహించారు. సంతనూతలపాడు మండలంలో 125 మంది ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరణ చేశారని చెంచిరెడ్డి తెలిపారు. సంతనూతలపాడు-1,2 సచివాలయాల్లో 15 మంది ఉద్యోగుల సర్వీసులు రెగ్యులర్ అయ్యాయన్నారు. ఎన్నికల ముందు సీఎం తన వాగ్ధానాలను అలు పరిచి సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి రాష్ట్రంలో లక్షల మంది ఉద్యోగ అవకాశాలు కల్పించి వారి జీవితాల్లో సీఎం వెలుగు ప్రసాదించారని చెంచిరెడ్డి పేర్కొన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ఎన్నో సంక్షేమ పథకాలు పేదలకు తేలికగా అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బి.విజయ మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులను రెగ్యులర్ చేసిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. సచివాలయ వ్యవస్థ ఒక వరం అని ఆమె పేర్కొన్నారు. పారిశుధ్య సేవలు అందించుటలో ఉత్తమ ప్రతిభ ప్రదర్శించిన సంతనూతలపాడు పారిశుధ్య సిబ్బందికి ప్రతి కార్యక్రమాల్లో తమకు సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు, మండల వైసీపీ కన్వీనర్ దుంపా చెంచిరెడ్డిలకుఈవోఆర్డీ రామకృష్ణ తన ప్రసంగంలో కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సంతనూతలపాడు మండలంలో జగనన్న స్వచ్ఛ సంకల్పం అమలులో అదే విధంగా సంతనూతలపాడు గ్రామ పంచాయతీని శానిటేషన్ పరంగా తీర్చిదిద్దినందుకు గాను జిల్లాలోనే ప్రముఖ పాత్ర పోషించి ఉత్తమ ఈవోఆర్డీగా మంత్రి వర్యులు నాగార్జు, జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్, డీపీఓ నారాయణరెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్న జి.రామకృష్ణ ఉత్తమ ఎంపీడీఓగా ప్రసాద్, ఉత్తమ వెల్ఫేర్ అసిస్టెంట్ మనోజ్‌కుమార్‌లు అవార్డులు తీసుకున్నందువలన వారిని ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డిచిత్రపటానికి వీరు పూలమాలలు వేసి నివాళ్ళులర్పించి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి సచివాలయ ఉద్యోగుల ఆధ ్వర్యంలో,ప్రజాప్రతినిధులు పాలాభిషేకం నిర్వహించారు. ఈకార్యక్రమంలో సంతనూతలపాడు సర్పంచ్ దర్శి నాగమణి, పంచాయతీ కార్యదర్శి ఎం.కాశమ్మ, వీఆర్వో కిషోర్‌బాబు, గ్రామాల నాయకులు ఎం.అమర్‌నాథ్, ఎస్.ఈశ్వరరావు, బి.నాగేశ్వరరావు, రాజేష్, ఎంపీడీఓ ప్రసాద్, ఈవోఆర్డి జి.రామకృష్ణ, ఎంపీపీ బి.విజయ, సంతనూతలపాడు -1,2 సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.



### 26,28వ తేదీల్లో మద్దులూరులో జరిగే గడపగడపకు కార్యక్రమంపై సమీక్ష

**సంతనూతలపాడు, ఆగస్టు 18, ప్రభాతవార్త**



ఈనెల 27,28వ తేదీల్లో మండలంలోని మద్దులూరు గ్రామంలో జరిగే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై ఎంపీడీఓ ప్రసాద్ అధ్యక్షతన మద్దులూరు గ్రామ పంచాయతీ నందు గురువారం అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులతో ఆయా కార్యక్రమ విజయవంతంపై సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు, పలువురుఅధికారులు, ప్రజాప్రతినిధులు విచ్చేయనున్నట్లు ఆయన తెలిపారు. దీనిని ప్రతి ఒక్కరూ జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, ఎంపీటీసీ కే.సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి ఏ.శ్రీనివాసరావు, వైసీపీ నాయకులు ఎం.అమర్‌నాథ్, బి.చంద్రశేఖర్, రమణారెడ్డి, సచివాలయ సిబ ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈ పంట నమోదు ప్రక్రియను తనిఖీ చేసిన జిల్లా అధికారుల బృందం

**సంతనూతలపాడు, ఆగస్టు 18, ప్రభాతవార్త**



మండలంలోని పేర్నమిట్ట గ్రామంలో గురువారం ఈ పంట నమోదు పక్రియను జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు అధ్యక్షతన బృందం తనిఖీ చేశారు. ప్రతి ఒక్క రైతు తాము సాగు చేసిన పంటకు సంబంధించి గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా ఈ క్రాప్‌ను నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు తెలిపారు. ఆయా ఈ క్రాప్ నమోదు పక్రియను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. రైతులు ప్రభుత్వ పథకాలు పొందాలంటే తప్పనిసరిగా ఈ కర్షక్ యాప్‌లో రైతులు సాగు చేసుకుంటున్న పొలం వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. రైతుల ఆధార్ జిరాక్స్, పొలం పట్టాదారు పుస్తకం జిరాక్స్‌లను తీసుకుని రైతు భరోసా కేంద్రాల్లో గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి తమ పంట రుణాలను నమోదు చేయించుకోవాలన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పంట నష్టపరిహారం పొందాలన్న వైఎస్సార్ ఉచిత పంటల భీమా పథకం వర్తించాలన్న ప్రభుత్వం వారు నిర ్వహించే కొనుగోలు కేంద్రాల్లో రైతులు పండించే ధాన్యం అమ్ముకోవాలన్నా, బ్యాంకుల నుంచి వచ్చే క్రాప్ లోన్స్, సున్నా వడ్డీ పథకం వర్తించాలన్న వ్యవసాయ శాఖ నుంచి సబ్సిడీపై అందించే వాటిని పొందాలన్నా తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు సహాయ వ్యవసాయ సంచాలకులు బి.ఇఫ్రాయం, జిల్లా వ్యవసాయాధికారి కార్యాలయ ఆఫీసర్ టెక్నీకల్ ఏవో రాధారాణి, మండల వ్యవసాయాధికారిణి పావని, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదం సంభవించి రూ.8 లక్షలు ఆస్తినష్టం

**సంతనూతలపాడు, ఆగస్టు 18, ప్రభాతవార్త**



గుళ్లాపల్లి గ్రోత్ సెంటర్ వద్ద పెరికల కర్మాగారంలో అగ్నిప్రమాదం సంభవించి రూ.20లక్షల ఆస్తినష్టం జరిగింది. అగ్నిమాపక యంత్రం మంటలు వ్యాపించకుండా అదుపు చేశారు. అప్పటికే కార్మాగారం ఆహుతి అయింది.

# విద్యార్థులకు పలకలు పంపిణీ

**సంతనూతలపాడు, ఆగస్టు 18, ప్రభాతవార్త**



మద్దిపాడు మండలం వెల్లంపల్లి ఎలిమెంటరీ స్కూల్‌లో గురువారం జరిగిన కార్యక్రమంలో విశ్వమానవ సంక్షేమ సంఘం ఒంగోలు వ్యవస్థాపకులు పి.మస్తాన్‌రావు ఆధ్వర్యంలో 100 మంది విద్యార్థులకు పలకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సూర్యకుమారి, సభ్యులు నరసింహం, ఉపాధ్యాయులు అరుణ, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా జట్టుకు ఎంపికైన చౌటపాలెం క్రీడాకారులను అభినందించిన ఉపాధ్యాయ బృందం

**సంతనూతలపాడు, ఆగస్టు 18, ప్రభాతవార్త**



ఇటీవల ఒంగోలులో జరిగిన జిల్లా సాఫ్ట్‌బాల్ సబ్‌జూనియర్ బాలబాలికల జట్టులోజిల్లా జట్టుకు మండలంలోని మైనంపాడు హైస్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనపరిచి ఎంపికైనట్లు మైనంపాడు హైస్కూల్ హెచ్ఎం ఎస్‌కే మాబు సుభాని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల26, 27, 28వ తేదీల్లో కాకినాడలో రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఆయా క్రీడాకారులను హెచ్ఎం సుభాని, పీడీ కే.వనజా, పీఈటీ రవికుమార్‌లు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కే.కోటేశ్వరరావు, జిల్లా సాఫ్ట్‌బాల్ కోచ్ త్రినాద్ తదితరులు పాల్గొన్నారు. 9మంది బాలబాలికలు జిల్లా జట్టుకు మైనంపాడు హైస్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు.

# అందరి అభివృద్ధే ముఖ్యమంత్రి ధ్యేయం

**- రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్**





**పెద్దారవీడు, ఆగస్టు 18, ప్రభాతవార్త**

పేద, బడుగు, బలహీన వర్గాల మధ్య తరగతి ప్రజల అభివృద్దే ధ్యేయంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. పెద్దారవీడు మండలంలోని తోకపల్లి గ్రామంలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన ఇంటింటికి వెళ్ళి పలకరిస్తూ ప్రజలకు సంక్షేమ పథకాలు, నవరత్నాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. దీంతో పాటుగా జగనన్న అమలు చేసిన నవరత్నాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సంక్షేమ పథకాలు అర్హులైనప్పటికి సంవత్సరాలు తరబడి వేచి చూసే పరిస్థితి నెలకొంది. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత ప్రభుత్వం తీసుకువచ్చిన సచివాలయాల ద్వారా నేరుగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆయన తెలిపారు. గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమం నిరంతర పక్రియ ప్రతి గడప తలుపు తట్ ్టి వారికి ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతున్నాయా లేదా అనే విషయమై రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. గ్రామాల్లో ఏ గడపకు వెళ్ళినా ఎంతో సంతోషంగా ప్రజలు స్వాగతం పలుకుతున్నారని జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనను ఎంతో చక్కగా నిర్వహిస్తున్నారని గ్రామాల్లో ప్రజలు చెప్తున్నా ్నరని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, ఎంపీపీ బెజవాడ పెద్దగురవయ్య, సర ్పంచ్‌లు ఏరువ వెంకటేశ్వరరెడ్డి, పొందుగుల వెంకటరెడ్డి, మంచుకోట నాగరాజు, బొద్దాలకొండ తిరుమలనాధుస్వామి, దేవస్థాన చైర్మన్ జుజ్జాల వెంకటరెడ్డి, మండల సోషల్ మీడియా కన్వీనర్ శొంఠి నాగార్జునరెడ్డి, అల్లు వెంకటేశ్వరరెడ్డి(డీలర్), అధికారులు డీడీఓ సాయికుమార్, డిప్యూటీ తహశీల్దార్ వెంకట కృష్ణారెడ్డి, ఇంఛార్జి ఎంపీడీఓ జయరామ్‌నాయక్, ఏఈ నాగరాజు, విద్యుత్ ఏఈ రమేష్, వెలుగు ఏపీఎం శ్రీనివాసరావు, ఏపీఓ సాంబశివుడు, ఉద్యానవన శాఖ అధికారి ఆదిరెడ్డి, వీఆర్వో బేబి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

### రాష్ట్ర పురపాలక శాఖ మంత్రిని సన్మానించిన వైస్ చైర్మన్ దూదేకుల కాశయ్య

**పెద్దారవీడు, ఆగస్టు 18, ప్రభాతవార్త**



రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను గురువారం యర్రగొండపాలెం మార్కెట్ యార్డు వైస్ చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా దూదేకుల కాశయ్య పెద్దారవీడు మండలంలోని తోకపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంత్రి సురేష్‌ను కలిసి శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ నేపథ్యంలో యర్రగొండపాలెం మార్కెడ్ యార్డు చైర్మన్‌గా ఉడుముల శ్రీనివాసరెడ్డి ఎన్నిక కావడంతో ఆయనకు కూడా ఘనంగా దుశ్శాలువాతో వైస్ చైర్మన్ దూదేకుల కాశయ్య సన్మానించారు. ఈ నేపథ్యంలో మండల పార్టీ కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డిని కూడా శాలువాతో సన్మానించారు. జిల్లా గ్రంధాలయ చైర్మన్ పిచ్చయ్య, యాదవ్ కూడా మార్కెట్ వైస్ చైర్మన్ దూదేకుల కాశయ్య సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన యర్రగొండపాలెం మార్కెట్ యార్డు చైర్మన్‌గా ఉడుముల శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్‌గా దూదేకుల కాశయ్య ఎన్నుకోవడం జరిగిందన్నారు. అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని సూచించారు. అనంతరం యర్రగొండపాలెం మార్కెట్ యార్డు చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డికి మంత్రి చేతుల మీదుగా బిఫామ్ అందజేశారు. అనంతరం మంత్రి సురేష్‌ను ఘనంగా మార్కుట్ యార్డు చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య, అల్లు వెంకటేశ్వరరెడ్డి,(డీలర్), వెన్నా అల్లూరి రెడ్డి, దుగ్గం దినేష్, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

### ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించిన జయరాం నాయక్

**పెద్దారవీడు, ఆగస్టు 18, ప్రభాతవార్త**



పెద్దారవీడు మండల ఎంపీడీఓగా జయరాం నాయక్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇంఛార్జి ఎంపీడీఓగా ఉన్న సాయికుమార్ పదోన్నతిపై వెళ్లగా, ఈవోఆర్డీ విధులు నిర్వహిస్తున్న జయరాం నాయక్‌ను ఎంపీడీఓగా ఉన్నతాధికారులు నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామంలో సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని తెలిపారు. ఏదైనా గ్రామాల సమస్యలు ఉంటే నేరుగా వచ్చి నన్ను కలిసి సమస్యను పరిష్కరించుకోవాలని ప్రజలకు తెలియజేశారు.

### మృతురాలి కుటుంబానికి వైసీపీ నాయకుడి ఆర్థిక సాయం

**సీఎస్‌పురం, ఆగస్టు 18, ప్రభాతవార్త**



మృతురాలి కుటుంబానికి వైసీపీ నాయకుడు ఆర్థిక సహాయం అందించాడు. మండలంలోని ముండ్లపాడు గ్రామానికి చెందిన షేక్ ఇమాంబి(80)వయోభారంతో బుధవారంసాయంత్రం మృతి చెందింది. మృతురాలి కుటుంబం ఆర్థిక ఇబ్బందులను గుర్తించిన గ్రామానికి చెందిన వైసీపీ సేవాదళ్ మండల అధ్యక్షులు, పీఎంసీ చైర్మన్ పులి రామంచద్రారెడ్డి మృతురాలి అంత్యక్రియల నిమిత్తం రూ.5వేలుఆర్థిక సాయం అందించారు. ఆర్థిక సహాయం అందించిన పులి రామచంద్రారెడ్డికి మృతుని కుటుంబం కృతజ్ఞతులు తెలిపారు.

### వైభవంగా హోమం పూజలు - పాల్గొన్న కదిరి బాబురావు

**సీఎస్‌పురం, ఆగస్టు 18, ప్రభాతవార్త**



మండలంలోని కోవిలంపాడు గ్రామంలో హోమం పూజలు గురువారం వైభవంగా నిర్వహించారు. కోవిలంపాడు గ్రామంలో కొర్లపాటి అంకాలమ్మ తిరునాళ్ల మహోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాలలో భాగంగా బొడ్డురాయి ప్రతిష్ఠ, సీతాలయం ప్రతిష్ఠ, ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా గురువారం హోమం పూజలు చేపట్టారు. వేద పండితులు బ్రహ్మశ్రీ ఓరుగంటి సీతారామశర్మ ఆధ్వర్యంలో పూజారులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వైసీపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు, కదిరి పార్ధసారధిలు ఈ హోమం పూజలలో పాల్గొని పూజలు చేశారు. దుగ్గిరెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలోభక్తులకు అన్నదానం చేశారు. నారాయణస్వామి ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, ముదుమాల నారాయణరెడ్డి, గోను చంద్రశేఖర్‌రెడ్డి, గోను రసూల్‌రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## రాయవరంలో గడపగడపకు మన ప్రభుత్వం

**మార్కాపురం టౌన్, ఆగస్టు 18, ప్రభాతవార్త**



గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం మార్కాపురం మండలం రాయవరం గ్రామ పంచాయతీలో రెండో రోజు కేపీ నాగార్జునరెడ్డి గడపగడపకు తిరిగి ప్రజలతో మమేకమై జగనన్న ప్రభుత్వం అందిస్తున ్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ స్తానిక సమస్యలేమైన ఉన్నాయా అని స్వయంగా అడిగి తెలుసుకుని వెంటనే సంబంధిత అధికారులను పిలిచి సత్వరమే సమస్యలను పరిష్కరించాల్సి ందిగా ఆదేశించిన ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి. ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి లబ్దిదారులను మీకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయని అడగగా మాకు జగన్ అన్న తలపెట్టిన సచివాలయ వ్యవస్థ వాలంటీర్ వ్యవస్థ వలన సంక్షేమ పథకాలన్నీ సకాలంలో అందుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ,ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, మండల పంచాయతీ సర్పంచ్‌లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

### శాస్త్రవేత్త డాక్టర్ రాజేష్‌కి అభినందనలు తెలిపిన డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కేవీ పిచ్చయ్య

**దర్శి, ఆగస్టు 18, ప్రభాతవార్త**



దర్శి వ్యవసాయ పరిశోధన క్షేత్రం శాస్త్రవేత్త డాక్టర్ ఎల్.రాజేష్ చౌదరికి సా ్వతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ అవార్డు అందుకున్న సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపిన డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కేవీ పిచ్చయ్య, కిరణ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజేష్ చౌదరి భవిష్యత్తులో మరెన్నో పథకాలు సాధించాలని, ఉత్తమ అవార్డు రావడం మాకు చాలా ఆనందంగా ఉందని వారు తెలియజేశారు.

### మార్కాపురం డివిజనల్ డవలప్‌మెంట్ ఆఫీసర్‌గా సాయికుమార్

**మార్కాపురం టౌన్, ఆగస్టు 18, ప్రభాతవార్త**



మార్కాపురం డివిజన్ డివిజనల్ డవలప్‌మెంట్ ఆఫీసర్‌గా బాద్యతలు చేపట్టిన బీవీఎన్ సాయికుమార్‌ని మార్కాపురం నందు వారి కార్యాలయంలో వెల్‌కమ్ చెబుతూ ఘనంగా సత్కరించిన ఎంపీడీఓ ఎస్ నరసింహులు, సిబ ్బంది. ఈ సందర్భంగా సాయికుమార్ డివిజనల్ డవలప్‌మెంట్ అధికారి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మానస పుత్రిక అయిన గ్రామ సచివాలయ వ్యవస్థను పటిష్టం చేసి అన్ని రకాల శాఖల ఉద్యోగులను సచివాలయ వ్యవస్థలో ఉమ్మడిగా పనిచేయునట్లు కొన్ని లక్షల ఉద్యోగాలు కల్పించి గ్రామస్థాయిలో వ్యవస్థను బలోపేతం చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి ఉన్నారు. అదే విధంగా సచివాలయ వ్యవస్థలోని ప్రతి ఉద్యోగి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకుని రావాలని, ప్రతి ఒక్క ప్రభుత్వ కార్యక్రమంలో ఎలాంటి అవినీతి లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి నవరత్నాల ఫలాలు అందాలని ముఖ్యమంత్రి ఆశయాలు సిద్దించాలని త్వరలో అన్ని శాఖల సమన్వయంతో జిల్లా కలెక్టర్ ఆదేశాలకు లోబడి సచివాలయ వ్యవస్థను పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో పూర్తి స్థాయిలో ప్రజలకు సేవలు అందించుటలో ముందుండేలా విధులు నిర్వర్తిస్తానని తెలిపారు.

## ఫొటోగ్రాఫర్ కృష్ణారెడ్డికి అంతర్జాతీయ పురస్కారం

**మార్కాపురం టౌన్, ఆగస్టు 18, ప్రభాతవార్త**



వేయి పదాలు పలికించలేని భావన్ని ఒక చిత్రం పలికిస్తుందన్న నానుడి ఎంత వాస్తవమో ఈ చిత్రాలను చూస్తే తెలుస్తుంది. ఫొటో గ్రాఫర్ కృష్ణారెడ్డి తీసిన చిత్రాలకి అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు లభించాయి. ప్రకాశం జిల్లా మార్కాపురం మండలం లోనినికరంపల్లికి చెందినఈయన ఒడిస్సా, ఆదిలాబాద్, రాజమండ్రి, తూర్పు గోదావరి తదితర ప్రాంతాలకు వెళ్ళి అద్భుతమైనఛాయ చిత్రాలను పరిశీలించి సదరు అసోసియేషన్ ఇమేజ్ ఏ సంస్థకు ఆన్‌లైన్ ద్వారా తాను తీసిన 12 చిత్రాలను పంపారు. ఈ చిత్రాలను పరిశీలించి సదరు అసోసియేట్ ఇమేజ్ కోలిగ సొసైటీ పురస్కారానికి ప్రకటించింది. వరల ్డ ఫొటోగ్రఫీ డే సందర్భంగా గురువారం విజయవాడ బందరు రోడ్డులో ఉన్న మాకినేని బసవపున్న విజ్ఞాన కేంద్రంలోని బాలోత్సవ భవనంలో జరిగిన కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ చీఫ్ విప్ ఎ ముదునూరి ప్రసాదరాజు, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ అంతర్జాతీయ గౌరవ పురస్కారాన్ని అందించారు.ఈ సందర్భంగా ఫొటో గ్రాఫర్ కృష్ణారెడ్డి తల్లిదండ్రులు, నాయకులు, కడపలోని డాక్టర్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ సైన్స్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయ ఇంచార్జి వీసీ మునగాల సూర్యకళావతి, రిజిస్ట్రార్ ఈసీ సురేంద్రనాధ్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ఫొటోగ్రఫీ అకాడమీజనరల్ సెక్రటరీ తమ్మశ్రీనివాసరెడ్డి, సునీల్‌కుమార్,అధ్యాపకులు కృష్ణారెడ్డిని అభినందించారు.

## వెంకటరెడ్డి తండ్రి దశదిన కర్మలో పాల్గొన్న ఎంపీపీ, జడ్పీటీసీ

**ముండ్లమూరు,ఆగస్టు 18, ప్రభాతవార్త**





ముండ్లమూరు మండలం వేముల గ్రామంలో పసుపుగల్లు సొసైటీ ప్రెసిడెంట్, వైసీపీ నాయకులు కుమ్మిత వెంకటరెడ్డి తండ్రి గారైన కుమ్మిత పెద్దవీరారెడ్డి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని నివాళ్ళులర్పించిన ముండ్లమూరు మండల ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానందరెడ్డి, జడ్పీటీసీ తాతపూడి రత్నరాజులు నివాళ్ళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుమ్మిత పెద్దవీరారెడ్డి చనిపోవడం వైసీపీ పార్టీకి తీరని లోటనిఅన్నారు. ఆయన మరణం ఎంతో బాధని కలిగించిందన్నారు. వేముల గ్రామంలో ప్రజలకు సేవలు అందించడంలో వారి కుటుంబం ముందుంటుందని అన్నారు. ఈ సందర్భంగా ప్రముఖులు కుమ్మిత పెద్దవీరారెడ్డి చిత్రపటానికి నివాళ్ళులర్పించారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు ప్రముఖ ఐషర్ ట్రాక్టర్ షోరూమ్ అధినేత అంబటి వెంకటేశ్వరరెడ్డి, వైసీపీ నాయకులు గజ్జల రామ మునలారెడ్డి, సోము మోసారెడ్డి, దుగ్గినేని వెంకట్, అంబటి వెంకటేశ్వరరెడ్డి, నెమలిదిన్నె సుబ్బారెడ్డి, కుమ్మిత శ్రీనివాసులురెడ్డి, అన్నపురెడ్డి రమణారెడ్డి,బచ్చుబాలగురవారెడ్డి, బాలిరెడ్డిఆదిరెడ్డి,కాసులసుబ్బారావు పాల్గొన్నారు.

## ఘనంగా మునగా నరసింహారావు పుట్టిన రోజు వేడుకలు

**దర్శి, ఆగస్టు 18, ప్రభాతవార్త**



ప్రముఖ వ్యాపారవేత్త, డాక్టర్ మునగా నరసింహారావు 72వ పుట్టిన రోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మునగా నరసింహారావుకి ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య వృత్తిలో ఉండి ఎంతో మందికి పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు మేలు చేసిన వ్యక్తి మునగా నరసింహారావు అని, వారి కుటుంబం రాజకీయంగా, మాజీ సర్పంచ్‌గా దర్శి ప్రజలకు ఎన్నో సేవలు అందించారని డాక్టర్‌గా ఆయన ఎన్నో సేవా కార్యక్రమాలు దర్శి ప్రజలకు అందించి దర్శి ప్రజల గుండెల్లో ఒదిగిన వ్యక్తి మునగా నరసింహారావు అని ప్రజలలో ఆయన చిరకాలం ప్రజల మదిలో ఉంటారని, ఇలాంటి పుట్ ్టిన రోజు వేడుకలు ఆయన మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో దర్శి మాజీఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, సర్పంచ్ కేసరి రాంభూపాల్‌రెడ్డి, కౌన్సిలర్ మేడం మోహన్‌రెడ్డి, సీపీఎం డివిజన్ కార్యదర్శి తాండవ రంగారావు, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కేవీ పిచ్చయ్య, కొడవటిజాన్, ఈమని నాగేశ్వరరావు, సీపీఐ నాయకులు మాదపాకుల రమేష్, కోటంశెట్టి హనుమంతరావు, సంఘ సేవకులు జీవిరత్నం, కుటుంబ సభ్యులు మునగా అంజిబాబు, మునగా మారుతికుమార్, ప్రముఖులుశుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపిన వారికి ఫైల్స్‌ని మునగా నరసింహారావు అందజేయడం జరిగింది.

### ఉత్తమ అవార్డు గ్రహీత రాజేష్ చౌదరిని సన్మానించిన ఎఆర్ఎస్ సిబ్బంది

**దర్శి, ఆగస్టు 18, ప్రభాతవార్త**

కృషి, పట్టుదలతో పనిచేసే వ్యక్తి రాజేష్ చౌదరి అని వ్యవసాయ పరిశోదన స్థానం ప్రిన్సిపాల్ సైంటిస్టు అండ్ హెడ్ డాక్టర్ సంకా భారతి అన్నారు. వ్యవసాయ పరిశోదన కేంద్రంలో అవార్డు గ్రహీత డాక్టర ఎల్ చౌదరికి సన్మాన సభ నిర్వహించారు. ఆయనను పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంఓ టైం స్కేల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జూపల్లి కోటేశ్వరరావు, ఏఈఓ ఏడుకొండలు రాజు, భగత్, వెంకటేష్, ఏఆర్ఎస్ సిబ్బంది, టైం స్కేల్ ఉద్యోగులు, కాంట్రాక్టు అండ్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

### విజయమోహన్‌రావుకు నివాళ్ళులర్పించిన మంత్రి సురేష్ - కుటుంబ సభ్యులకు పరామర్శ

**దొనకొండ, ఆగస్టు 18, ప్రభాతవార్త**



దొనకొండలోని బేతాళపురంలో రైల్వేలో పనిచేస్తూ పదవి విరమణ పొందిన బంగవరపు విజయమోహన్‌రావు(80) గురువారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందారు. మంత్రి ఆదిమూలపు సురేష్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళ్ళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటానని చెప్పారు.

## పాస్టర్లకు గౌరవవేతనం ఇస్తున్న సీఎంకు కృతజ్ఞతలు

**- ఏపీ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జడి లాజర్**

**పెద్దదోర్నాల, ఆగస్టు 18, ప్రభాతవార్త**



గుర్తింపు కలిగిన సంస్థల నుండి పనిచేసే పాస్టర్ల అందరికి ప్రభుత్వం గౌరవ వేతనం ఇస్తూ ఆదుకుంటున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఏపీ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జడి లాజర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు పెద్దదోర్నాలలో గురువారం జరిగిన పాస్టర్ల సమావేశంలో ఏపీ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు జడి లాజర్ మాట్లాడుతూ తండ్రి అయిన దేవుడు ప్రేమ, కుమారుడైన యేసుక్రీస్తు కృప,పరిశుద్ధాత్ముని దీవెనలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి వారి కుటుంబానికి శాంతి సమాధానాలు కలుగుగాక అని ఆశీర్వచనం చేశారు. పేదలను కరుణించువాడు యోహోవాకు అప్పిచ్చువాడు అని పరిశుద ్ధగ్రంధం ప్రభోదిస్తుందని, ఆ కరుణాగుణం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిలో కలిగి సుపరిపాలన అందిస్తున్నారని పాస్టర్లు అభినందించారు. పాస్టర్లకు గౌరవ వేతనం మంజూరు చేయుటకు ఉఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితో పాటు అంజాద్ భాష, క్రైస్తవ నాయకులు జాన్ వెస్లీ, ఎలీషా, క్రిస్టియన్స్ నాయకులందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## గూడా వారి ఫంక్షన్‌లో జిల్లా పరిషత్ చైర్మన్

**దర్శి, ఆగస్టు 18, ప్రభాతవార్త**



బెల్లంకొండ వారిపాలెం వైసీపీ కార్యకర్త గూడా అల్లూరిరెడ్డి పిల్లల ఫంక్షన్‌కు హాజరైన జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ. ఈ సందర్భంగా ఆమె చిన్నారులను ఆశీర్వదించారు. ముందుగా గ్రామంలో భారీ ర్యాలీతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరు మాజీ ఎంపీపీలు, మధుసూదన్‌రెడ్డి, కోటరామిరెడ్డి, గువ్వల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నరసింగ్ వారి వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కదిరి

పామూరు, ఆగస్టు 18, ప్రభాతవార్త



పామూరుకు చెందిన సీనియర్ టీడీపీ నాయకులు, మాజీ ఏఎంసీ డైరక్టర్ నరసింగ్ సాంబశివరావు కుమార్తె బ్రహ్మతేజశ్రీ, విశ్వనాథల వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నాయకులు కదిరి బాబురావు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. నూతన వధూవరులు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. బ్రహ్మతేజశ్రీ, విశ్వనాథ్‌లను ఆశీర్వదించిన వారిలో కదిరి పార్ధసారది, గద్దే సుధాకర్, 17వ వార్డు మెంబరు కూటగుండ్ల నాయబ్‌రసూల్, 7వ వార్డుమెంబరు ఉప్పలపాటి హరిబాబు, టీడీపీ నాయకులు పాలపర్తి వెంకటేశ్వర్లు, సీఎస్‌పురం మండల టీడీపీ అధ్యక్షులు ఎంసీ మాలకొండయ్య తదితరులు ఉన్నారు.

## ఉచిత నట్టల నివారణ మందు పంపిణీ

పామూరు, ఆగస్టు 18, ప్రభాతవార్త



మండలంలోని తూర్పుకోడిగుడ్లపాడులో ప్రభుత్వం వారు అందించిన ఉచిత నట్టల నివారణ మందును ఏఎంసీ డైరక్టర్ చెనికల శ్రీనివాసులు గొర్రెలు, మేకలు, కోళ్ళ పెంపకం దారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏడీ రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం వారు పశుపోషకులు అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జగన్ మోహన్‌రెడ్డి ఏ ఒక్క రైతు నష్టపోకూడదన్న ఉద్దేశంతో ఉచిత పథకాలను అందిస్తున్నారని, వాటిని సద్వినియోగం చేసుకుని ప్రతి ఒక్కరూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. వెటర్నరీ అసిస్టెంట్ హరి, వెంకటరెడ్డి, గ్రామస్తులు మానం కిరణ్, చెనికల వెంకటరత్నం, మానం వెంగయ్య, మానం నాగేం ద్ర, అల్లూరు బ్రహ్మయ్య, ఎం.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## వివాహ వార్షికోత్సవం సందర్భంగా భోజనాలు అందించిన యువనేత సాయికిరణ్

పామూరు, ఆగస్టు 18, ప్రభాతవార్త



పామూరుమండల వైసీపీ యువజన అధ్యక్షులు, ఉపసర్పంచ్ యాదాల సాయికిరణ్ పెండ్లి రోజును పురస్కరించుకుని పంచాయతీ పరిధిలోని నాలుగు సచివాలయ సిబ్బందితో పాటు పంచాయతీ స్వీపర్లు, సిబ్బంది అందరికి భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ బ్రహ్మనందరెడ్డి, మీసాల రామయ్య, జూనియర్ అసిస్టెంట్ గుర్రాల రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విదేశీ విద్యకు జగన్ పేరా..?

- పామూరు ఎస్సీసెల్ అధ్యక్షులు డోలా శేషాద్రి

పామూరు, ఆగస్టు 18, ప్రభాతవార్త



పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించడానికి గత ప్రభుత్వాలు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విదేశీ విద్య ద్వారా ఆర్థిక సాయం అందించేవారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూడేళ్లుగా ఆస్కీం ను అమలు చేయకపోగా ఇప్పుడు ఆ పథకాన్ని జగనన్న విదేశీ విద్యగా పేరు మార్చడం దుర్మార్గమైన చర్య అని దోలా శేషాద్రి అన్నారు. అంబేద్కర్ విదేశీ విద్య పథకానికి జగనన్న విదేశీ విద్యగా పేరు మార్చడాన్ని నిరసిస్తూ మంగళగిరిలో ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా నిరసన చేస్తున్న దళిత నాయకుల దీక్షను అర్థరాత్రి పోలీసులు భగ్నం చేయడం హేయమైన చర్య అని, ఈ ప్రభుత్వం ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్‌ను అవమానిస్తుందని, దళితులను చిన్న చూపు చూస్తుందని, దగ్గరలోనే ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెపుతాం అని హెచ్చరించారు.

## సూపరింటెండెంట్‌ను విధుల నుంచి తప్పించాలి

- రీజనల్ డైరెక్టర్‌కు దళిత నేతల వినతి

ఒంగోలు టౌన్, ఆగస్టు 18,ప్రభాతవార్త



ప్రకాశం జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న సూపరింటెండెంట్‌ను విధుల నుంచి తప్పించాలని కోరుతూ దళిత సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు చప్పిడి వెంగళరావు ఆధ్వర్యంలో పలువురు గుంటూరులో రీజనల్ డైరెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. నిబంధనలకు విరుద్ధంగా జరిగిన ఉద్యోగుల బదిలీలలో సూపరింటెండెంట్ హస్తం ఉందని భావిస్తున్నామని,పూర్తిస్థాయి విచారణ జరిపించి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో ఎంఎస్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు సుజన్ మాదిగ,ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జంగ్రాజుపల్లి ఆంజనేయులు, అజయ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## దళిత విద్యార్థికి పాఠశాలలో రక్షణ ఉండదా

ఒంగోలు టౌన్, ఆగస్టు 18,ప్రభాతవార్త




దళిత విద్యార్థిని ఉపాధ్యా యుడే పొట్టన పెట్టుకోడాన్ని నిరసిస్తూ ఇండిపెండెంట్ లేబర్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని అంబేద్కర్, పూలే విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఐఎల్‌పి రాష్ట్ర అధ్యక్షులు దాసరి సుందరం మాట్లాడుతూ రాజస్థాన్‌లో జరిగిన ఘటన యావత్ దేశాన్ని కుదిపి వేసిందని, పాఠశాలలో కుండలోని నీరు త్రాగాడని ఉపాధ్యాయుడు ఇంతటి ఘాతుకానికి పాల్పడడం శోచనీయమన్నారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్ జరుపుకుంటున్న తరుణంలో కులరక్కసి దళితులను కబలిస్తున్న వైనాన్ని పాలకులు గుర్తెరగాలని, అంబేద్కర్ రాజ్యాంగాన్ని తూచా తప్పకుండా అమలు చేయకుంటే ప్రభుత్వాలు కుప్పకూలడం ఖాయమన్నారు. కార్యక్రమంలో ఐఎల్‌పి జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కట్టా ప్రసాద్,డి సంగీతరావు,పార్టీ నేతలు యలమంద,వీరాస్వామి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులతో సమీక్ష - రెవెన్యూగెస్ట్‌హౌస్ పరిశీలన

చీరాల,ఆగస్టు 18, ప్రభాతవార్త



ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా రెవెన్యూ అధికారులు పనిచేసి అటు ప్రభుత్వానికి మంచిపేరు ప్రజల మన్ననలు పొందాలని చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి పేర్కొన్నారు. గురువారం చీరాల తహాశీల్దార్‌వారి కార్యాలయంలో అధికారులతో సమస్యలపై సమీక్షను ఎమ్మెల్యే నిర్వమహించారు. అనంతరం తహాశీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించారు. అనంతరం అధికారులతో చీరాల వాడరేవులోని రెవెన్యూ గెస్ట్‌హౌస్‌ని ఎమ్మెల్యే బలరామ్ పరిశీలించి తగు సూచనలను సలహాను అందించారు. ఈ కార్యక్రమంలో చీరాల ఆర్డీవో సరోజిని, తహాశీల్దార్ జె. ప్రభాకరరావు, సంధ్యశ్రీ, చీరాల మండల ప్రత్యేక అధికారి మదన్‌మోహన్ గుప్తా, యంపిడివో నేతాజీ, పంచాయితీరాజ్ డి.ఇ శేషయ్య, ఆర్‌అండ్‌బి డిఇ నరశింహులు, మున్సిపల్ డి.ఇ ఏసయ్య, కార్యదర్శి చక్రవర్తి, ఎరిపిల్లి రమణ, శ్రీనివాసరెడ్డి, సువార్త, వెంకటేశ్వర్లు, ఎలికా శ్రీను, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## చెన్నయ్యను పరామర్శించిన రెడ్డికార్పోరేషన్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి

కనిగిరి, ఆగస్టు 18, ప్రభాతవార్త



ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఆర్ఎంపీ డాక్టర్ కోమటి గుంట్ల చెన్నయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఏపీ రెడ్డికార్పోరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి.

## నూతన దంపతులను ఆశీర్వదించిన రెడ్డికార్పోరేషన్ చైర్మన్

కనిగిరి, ఆగస్టు 18, ప్రభాతవార్త



కనిగిరి మండలం రాగిమానిపల్లిలో మూలే రాజమోహన్‌రెడ్డి దంపతులను ఆశీర్వదించిన రాష్ట్ర రెడ్డికార్పోరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి, వైసీపీ నాయకులు వీరంరెడ్డిబ్రహ్మారెడ్డి, మూలే గోపాల్‌రెడ్డి, బద్దెల వేణుగోపాల్‌రెడ్డి, జి.శివారెడ్డి, చైతన్య, నాని, శ్రీకాంత్, శివారెడ్డి, అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారికి సాయం

కనిగిరి, ఆగస్టు 18, ప్రభాతవార్త




కనిగిరి పట్టణంలోని నీలకంఠం వారి వీదిలో గూగుల్ కంప్యూటర్‌లో శ్రీ సాయికృష్ణ వికలాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంఘ అధ్యక్షులు దోసపాటి నర్సయ్య గురువారం మంగళమాన్యంలో నివాసముంటున్న దుర్గా అనే అమ్మాయికి తల్లిదండ్రులు లేకపోవడంతో దోసపాటి నరసయ్య దుర్గకు 25కేజీల బియ్యం, 1 కేజీ కందిపప్పు, 1 కేజీ నూనె, రెండు జతల బట్టలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భారతి, నాగూర్‌బిలు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్

కనిగిరి, ఆగస్టు 18, ప్రభాతవార్త



కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న విద్యుత్ సమస్యలన్నింటిని వెంటనే పరిష్కరించాలని ఒంగోలు విద్యుత్ ఎస్ఈని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్ కోరారు. గురువారం కనిగిరికి వచ్చిన ఎస్ఈని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్ మర్యాదపూర్వకంగా కలిసి మున్సిపాలిటీ పరిధిలో థర్డ్ వైర్, కొత్త స్తంభాలను మంజూరు చేసి శిధిలావస్థలో ఉన్న స్తంభాలకు బదులు కొత్త స్తంభాలను ఏర్పాటు చేయుటలో ఓల్టేజి ప్రాంతాల్లో అదనంగా ట్రాన్స్‌ఫార్మాలు ఏర్పాటుచేయాలని కోరగా, ఎస్ఈ సానుకూలంగా స్పందించి త్వరలో పై సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని చెప్పారు.

## రవికి నివాళ్లుర్పించిన రెడ్డికార్పోరేషన్ చైర్మన్

కనిగిరి, ఆగస్టు 18, ప్రభాతవార్త



హెచ్ఎంపాడు మండలం పెద్దదాసళ్ళ పల్లిగ్రామంలో అనా రోగ్యంతో మరణించిన గటా్ల రవి మృతదేహానికి నివాళ్లర్పించిన రాష్ట్ర రెడ్డికార్పోరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి.

## కిడ్స్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

కనిగిరి, ఆగస్టు 18, ప్రభాతవార్త



గురువారం కిడ్స్ పాఠశాలలో డైరక్టర్ ఎస్‌కే రజియా, ప్రిన్సిపాల్ ఎస్‌కే షరీఫ్ అధ్యక్షతన ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కృష్ణాష్టమి పండుగ ప్రాముఖ్యతను ప్రిన్సిపాల్ ఎస్‌కే షరీఫ చిన్నారులకు వివరించారు. ఈ సందర్భంగా చిన్నారులు కృష్ణుడు, గోపిక వేషధారణలతో అలరించారు. కోలాట ప్రదర్శన, ఉట్టీ కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో చిన్నారులు. ఉపాధ్యాయులు అశోక్, జబీనా, శ్రీదేవి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 20న ఎంఎన్ఎం డిగ్రీ కాలేజీలో జాబ్‌మేళా

కనిగిరి, ఆగస్టు 18, ప్రభాతవార్త

ఎంఎన్ఎం డిగ్రీ కాలేజీ ఆవరణలో 20న అస్టిన్ పదియేషన్ కంపెనీ తరుపున ఎయిర్ పోర్టులలో వివిద కేటగిరిలలో ఉద్యోగాల కొరకు మెగా జాబ్ మేళ నిర్వహించుచున్నారు. ఇందులో నిరుద్యోగులైన కనిగిరి ప్రాంతపు యువతీ, యువకులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కాలేజీ ప్రిన్సిపాల్ ముక్కు పాపిరెడ్డి, కరస్పాండెంట్ యేలూరి సుబ్బారావు ఒక ప్రకటనలో తెలియజేశారు. విద్యార్హత పదోతరగతి, డిగ్రీ, ఇంజనీరింగ్, పోస్టు గ్రాడ్యుయేట్లు అర్హులు. జరగబోయే జాబ్‌మేళాలో అందరూ సర్టిఫికేట్లు, ఆధార్ కార్డు, ఫొటోలతో హాజరు కావాలని తెలియజేశారు.

## స్నేహహస్తం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం

కనిగిరి, ఆగస్టు 18, ప్రభాతవార్త



75వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా తమ శాఖల్లో ఉత్తమ ప్రతిబ కనపరిచిన అధికారులకు సేవా పురస్కారాలు అందుకున్న కార్యక్రమంలో భాగంగా కనిగిరి మండలం తహాశీల్దార్ ఉయ్యాల పుల్లారావు మరియు గతంలో కనిగిరి సీఐగా పనిచేసిన కే.వెంకటేశ్వరరావుకు ఉత్తమ సేవా పురస్కారాలు పత్రాలు ఆగష్టు 15వ తేదీ అందుకున్నారు. ఈ సందర్భంగా స్నేహహస్తం సుధీర్‌బాబు వారి బృందం నేడు వారికి సేవా పురస్కారాలు పొందినందుకు గాను అభినందనలు తెలిపారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు, కిడ్నీ డయాలసిస్ సెంటర్‌లో ట్రీట్‌మెంట్ తీసుకుంటున్న వారికి సదరన్ క్యాంపుకు వచ్చిన రోగులకు భోజనం వసతి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సుధీర్‌బాబు మాట్లాడుతూ కనిగిరి మండలంలోని ప్రజలకు నిరంతరం సేవలను అందిస్తున్న మండల తహాశీల్దార్ ఉయ్యాల పుల్లారావుకు సేవా పురస్కారం దక్కడం నిజంగా అభినందనీయమన్నారు. గతంలో కనిగిరి సీఐగా మంచి సేవలు అందించిన కే.వెంకటేశ్వరరావుకు సేవా పురస్కారం అందడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహహస్తం సభ్యులు శివశంకర్, బేబిరాజ్, హాస్పిటల్ ల్యాబ్ టెక్నిషియన్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## షిర్డీ సాయిబాబా దేవస్థానంలో అన్నదానం

కనిగిరి, ఆగస్టు 18, ప్రభాతవార్త

కనిగిరి షిర్డీ సాయిబాబా దేవస్థానంలోప్రతి గురువారం జరిగే అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా గురువారంమధ్యాహ్న హరతి జరిగిన అనంతరం అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతల పేరుతో గోత్ర నామాలు చదివి పూజలు నిర్వహించడం జరిగింది. ప్రతి గురువారం జరిగే అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి సుమారు 200 మంది హాజరవుతున్నారని, భక్తులు తమ జన్మదినోత్సవ సందర్భంగా గాని, పెండ్లి రోజు సందర్భంగా గాని, పెద్దల జ్ఞాపకార్థం గాని ఈ కార్యక్రమానికి సహకరించవచ్చని ఆలయ అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి పెన్నా వెంకటేశ్వర్లు, ట్రెజరర్ ముచ్చర్ల ధర్మారావు, వీసీ రామశాస్త్రి, మండ్ల వెంకటేశ్వర్లు, బొమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, సాయి సేవా మహిళా బృందం పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు.



# రమేష్ సంఘమిత్ర హాస్పిటల్ వార్షికోత్సవ వేడుకలు





ఒంగోలు, ప్రభాతవార్త

జిల్లాలో మొట్టమొదటి టెర్షరి కేర్ సెంటర్ అయిన రమేష సంఘమిత్ర హాస్పిటల్ 11వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. సరైన అత్యవసర వైద్య సదుపాయం జిల్లాలో లేక అనేక మంది జిల్లా వాసులు అనేక వ్యయప్రయాసలతో వైద్యం కోసం గుంటూరు, విజయవాడ వెళ్ళడం, వెళ్లే దారిలో జరిగే అనుకోని సంఘటనలను దృష్టిలో ఉంచుకుని డాక్టర్ డి.తిరుమలరెడ్డి ఆగష్టు 18 2011 లో ప్రారంభమైన సంఘమిత్ర హాస్పిటల్ నేటికి 11 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రారంభమైన నాటి నుండి ఇవాల్టీ వరకు హాస్పిటల్లో సదుపాయాలను సాంకేతికతను పెంచుతూ అత్యంత నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకు ప్రయత్నిస్తున్నామని ప్రస్తుతం హాస్పిటల్లో 40 రకాల స్పెషాలిటీలు 24/7 ఎమర్జెన్సీ, రేడియాలజీ, క్యాథలాబ్ నిర్వహిస్తూ అవిరామంగా సేవలు అందిస్తున్నామని ఇందులో ప్రతి ఒక్క సిబ్బంది కృషి ఎంతగానో ఉందని తెలియజేశారు. ఇంకా కొన్నిడిపార్టుమెంట్లు, సాంకేతికతను అభివృద్ది పరచాల్సి ఉందని దీనికి ఎంతగానో ప్రయత్నిస్తున్నామని వీటివల్ల ప్రజలకు అతి తక్కువ ధరలో నాణ్యమైన విద్య సేవలు అందించేందుకు సహాయపడతాయని తెలియజేశారు. హాస్పిటల్ డిప్యూటీ మెడికల్ డైరక్టర్ డాక్టర్ డి.దీప మాట్లాడుతూ ఈ హాస్పిటల్ ఇంతగా అభివృద్ది ఇవ్వడానికి కారణమైన ప్రతి ఒక్కరిని అభినందించారు. ప్రజా ఆరోగ్య సంరక్షణకు అర్థం హాస్పిటల్‌ని ఎంతగానో అభివృద్ది పరుస్తున్నామన్నారు. పట్టాభి సీతారామరెడ్డి మాట్లాడుతూ ఇప్పటి వరకు వచ్చిన ప్రజలకు తాము చేయగలిగినంత సహాయం చేశామని ఇకముందు కూడా కొనసాగిస్తూనే ఉంటామని దీనికి సహాయ సహకారాలు అందించిన డాక్టర్లందరికి ధన్యవాదాలు తెలిపారు. హాస్పిటల్ సీఓఓ డాక్టర్ హరికుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఇప్పటి వరకు రెండు లక్షల మందికి పైగా వైద్య, వైద్య సహాయక సేవలు అందించామని అందుకు జిల్లా వాసులందరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా రమేష్ గ్రూప్ చైర్మన్, మేనే జింగ్ డైరక్టర్ డాక్టర్ రమేష్ మాట్లాడుతూ వార్షికోత్సవ సందర్భంగా హాస్పి టల్ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్న వైద్యులకు, వైద్య సిబ ్బందిని అభినందించారు.

## బాధ్యులపై చర్యలు తీసుకోవాలి: కలెక్టర్‌కు వినతి

నాగులుప్పలపాడు, ఆగస్టు 18, ప్రభాతవార్త



నాగులుప్పలపాడు మండలం చౌటపాలెం గ్రామంలో గతంలో దళితులకు ఇచ్చిన స్థలాలు ఇచ్చారని, వారికి ఎలాంటి నోటీసులు సమాచారం ఇవ్వకుండా వారు నిర్మించుకున్న పునాదులు, బేస్‌మెంట్‌లతో జేసీబీతో పీకేసి వేరే లబ్దిదారులకు కేటాయించడం జరిగింది. ఈ విషయమై జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్‌ను కలిసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, బాధితులకు న్యాయం చేయాలంటూ గురువారం వినతిపత్రం అందజేశారు. దీంతో స్పందించిన కలెక్టర్.. ఆర్డీఓ చేత విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. కలెక్టర్‌ను కలిసిన వారిలో వైసీపీ నాయకులు బక్కా ఆనంద్, పోలినేని వాసు, బాధితులు పాల్గొన్నారు.

## జగనన్న శాశ్వత భూహక్కు.. భూరక్షా పథకము

చీరాల,ఆగస్టు 18, ప్రభాతవార్త



ప్రభుత్వ ఆదేశాల మేరకు వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్షా పథకము రీసర్వే ప్రాజెక్టు కొరకు పురపరిపాలనాశాఖ సంచాలకులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ మీటింగ్ నిర్వహించారు. రీసర్వేలో అధికారుల చేపట్టాల్సిన అంశాలను గూర్చి వివరించారు. చీరాల మున్సిపల్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులోనిర్వహించిన ఈ సమావేశంలో సచివాలయాల అడ్మిన్ కార్యదర్శులు, ఎమినిటీ కార్యదర్శులు, ప్లానింగ్ కార్యదర్శులు, వి.ఆర్.ఒలు, టి.పి.ఒలు, టిపియస్‌లు, టౌన్‌సర్వేయర్‌లు, రెవెన్యూ సిబ్బంది ఆర్.ఒలు, ఆర్.ఐలు పాల్గొన్నారు. వీరిని నూతనంగా ఏర్పడిన పంచాయితీలకు సంబంధించిన సరిహద్దు తదితర అంశాలను గూర్చి వివరించారు. కొత్తపేట పంచాయితీ, ఆదినారాయణపురం పంచాయితీ, కారంచేడు పంచాయితీ, సాల్మన్‌సెంటర్ పంచాయితీ, గాంధీనగర్ పంచాయితీ, మొదలగు పంచాయితీలను, అలానే పట్టణంలోని 25 సచివాలయాలకు కూడా ప్రభుత్వం ప్రకటించిన గజెట్ నోటిఫికేషన్ నెం. 133,6/1 రూల్ ప్రకారం నోటీస్ బోర్డు నందు ప్రకటన పంపించినట్లుగా తెలిపారు. అలానే సదరు సమావేశంలో క్లాప్ యూజర్ చార్జీలను వందశాతం వసూలు చేయావలసినదిగా ఆదేశాలిచ్చినట్లుగా చీరాల మున్సిపల్ కమీషనర్ మల్లేశ్వరరావు తెలిపారు.

## హత్యాయత్నం కేసు నమోదు చేయండి

చీరాల,ఆగస్టు 18, ప్రభాతవార్త



దళిత ఆటోవాలాపై దాడికి పాల్పడిన వారిపై అట్రాసిటీ కేసుతో పాటుగా హత్యాయత్నం కేసు నమోదు చేయాలని గోసాల ఆశీర్వాదం నాయకత్వంలో ప్రజాసంఘాల వారు చీరాల ఏరియా వైద్యశాల వద్ద డిమాండ్ చేసారు. ఆటోతోలుకుని జీవనం సాగిస్తున్న యువకునిపై పదిమంది వ్యక్తులు దాడికి పాల్పడ్డారనీ వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలన్నారు. కానీ చీరాల పోలీసుల మీద మేషాలు లెక్కిస్తున్నారని అరోపించారు. ముందుగా చీరాల ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధితుడు పాలెపు రాజ్‌కుమార్‌ను పరామర్శించి దాడికి జరిగిన కారణాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నలతోటి బాబూరావు, షేక్ జిలానీ, గొట్టిపాటి కమలాకరరావు, గుమ్మడి సంజీవరావు, పి. పవన్ కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిరంజీవి జన్మదినం ... సేవా కార్యక్రమం

చీరాల,ఆగస్టు 18, ప్రభాతవార్త



ఈ నెల రానున్న సినీ హీరో చిరంజీవి జన్మదినం పురస్కరించుకొని చీరాలలో చిరంజీవి అభిమాన సంఘం వారు అభిమానులు సేవా కార్యక్రమాలను చేపట్టారు. ఇందులో భాగంగా గురువారం చీరాల ఏరియా వైద్యశాలలో సూపర్‌ఇంటిండెంట్ శేషుకుమార్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేసారు., ఈ కార్యక్రమంలో చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడాల శ్రీనివాసరావు, పి. శ్రీనివాసరావు, జనసేక జిల్లా కార్యదర్శి గూడూరి శివరామప్రసాద్, కిషోర్, బాషా, లక్ష్మీనారాయణ, సంతోష్‌కుమార్; సాయి, కిరణ్, ఆర్.కె. నాయుడు, వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గౌతమి విద్యాసంస్థల్లో అంగరంగ వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

కంభం, ప్రభాతవార్త



కంభం పట్టణంలోని స్థానిక గౌతమి విద్యాసంస్థల్లో ముందస్తుగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు కృష్ణుడు గోపికల వేషధారణలతో పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులను అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గౌతమి విద్యాసంస్థల చైర్మన్ శ్రీరామ్ భూపాల్‌రెడ్డి హాజరయ్యారు.రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సంప్రదాయాలు విద్యార్థి దశ నుండి అలవర్చుకోవాలన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు శ్రీకృష్ణుని వేషంలో గోపికల వేషంలో వేసిన నృత్యాలు ఉపాధ్యాయులను, విద్యార్థులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విద్యాసంస్థల అధినేత గాయత్రి, హెచ్ఎం సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


**ఒరిజినల్ సర్టిఫికెట్స్ పోయినవి**

ప్రకాశం జిల్లా, దొనకొండ మండలం, భూమనపల్లి గ్రామానికి చెందిన మురికిపూడి చిన్నమార్కు, తండ్రి చిన్న కర్రెయ్య అను నేను భూమనపల్లి నుండి దొనకొండ ప్రయాణం చేస్తుండగా నా ఒరిజినల్ సర్టిఫికెట్లు టెన్త్ మార్కులిస్టు, ఇంటర్ మార్కులిస్టు, ఇంటర్ టిసి పోయినవి. ఇవి దొరికినవారు దయచేసి 7729085036 నెంబర్‌కు తెలియ జేయగలరు.

